జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం, ఏప్రిల్ 11, 2026 పేజీలు:6

### ఆయుష్ సేవల్లో హోమియోపతి

# కీలక పాత్ర

-వ్యాధి నివారణలో హోమియోపతి ప్రాధాన్యం

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** ఆరోగ్య నాగర్ కర్నూల్ గా మార్చే లక్ష్యంతో, ఆయుష్ సేవలు,యోగాను రోజువారీ జీవితంలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య థీమ్ - డే 5 సందర్భంగా "ప్రపంచ హోమియోపతి దినోత్సవం & ఆయుష్ దినోత్సవం"వేడుకలు జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు.ప్రపంచ

### వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో

# సిద్ధంగా ఉండాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



# ఏఆర్ సిబ్బందికి మొబిలైజేషన్ శిక్షణ

- అత్యవసర స్పందన సామర్థ్యాల పెంపుపై దృష్టి
- రెండు వారాల శిక్షణను పరిశీలించిన జిల్లా ఎస్పీ జానకి



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏఆర్ సిబ్బందికి రెండు వారాల పాటు నిర్వహించిన మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ దరావత్ జానకి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబిలైజేషన్ శిక్షణ ఒక రిఫ్రెషర్ కోర్సు వంటిదని, సిబ్బంది తమకు ముందుగా అందిన శిక్షణను పునరుద్ధరించుకోవడానికి ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రస్తుత కాలంలో పోలీసు విధుల్లో వేగవంతమైన స్పందన కీలకమని, ఈ తరహా శిక్షణల ద్వారా అత్యవసం

### ప్రజల ప్రాణాలను కాపాడేందుకు

# క్రిటికల్ కేర్ సెంటరు

-వైద్య విద్యార్థులకు మెరుగైన వసతులు,నాణ్యమైన విద్య

-ప్రతి పేద కుటుంబానికి కార్పొరేట్ స్థాయి వైద్యం

-గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత

-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



### ప్రజల ప్రాణాలను కాపాడేందుకు

# క్రిటికల్ కేర్ సెంటరు

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)**

మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎమర్జెన్సీ సమయాల్లో అత్యవసర వైద్య సేవలందించడం ద్వారా ప్రజల ప్రాణాలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రిటికల్ కేర్ సెంటర్లను రాష్ట్ర వ్యాప్తంగా నెలకొల్పనుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఆవరణలో 23 కోట్ల 75 లక్షల తో 50 బెడ్ల సామర్థ్యంతో అత్యాధునిక వసతులతో నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్ అత్యవసర సేవల విభాగాన్ని,తెలకపల్లి మండల కేంద్రంలో1కోటి 59 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,రాష్ట్ర ఆరోగ్య,వైద్య �. కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్.క్రిస్టినా, జెడ్.చోంగ్తూ,కమిషనర్ సృజన,పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవిందర్ నాయక్,కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డిల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగినా,హార్ట్ స్ట్రోక్ వచ్చినా,విష జ్వరాలు ప్రబలినా ఇక హైదరాబాద్ కు పరుగులు తీయాల్సిన అవసరం లేకుండా ఉండేందుకే ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా అత్యవసర సేవల విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు తమ సొంత జిల్లాలోనే కార్పొరేట్ స్థాయి ఎమర్జెన్సీ వైద్యం అందించేందుకు క్రిటికల్ కేర్ బ్లాక్(సీసీబీ)లను అందుబాటులోకి తేవడంతో ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రాముఖ్యత ఇస్తుందో ప్రతి ఒక్కరు గ్రహించాలని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం,ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు వేగవంతంగా చేపడుతున్నామని అన్నారు.ముఖ్యంగా గ్రామీణ మరియు దూర ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తుస్తున్నామని,రాష్ట్ర వ్యాప్తంగా

వైద్యులు మరియు నర్సుల ఖాళీలను భర్తీ చేయడానికి భారీ స్థాయిలో నియామకాలు చేపడుతున్నామని,ప్రతి పేద కుటుంబానికి అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు ప్రధాన్యత ఇస్తుందని,అత్యవసర వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అంబులెన్స్ లను విస్తరించడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేయడం జరుగుతోందని,ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశమని,అందుకే వైద్య రంగంలో సంస్కరణలను దశలవారీగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు మంచి వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటోందని ప్రస్తుతం రాష్ట్రంలో 43 వేల పడకలు సిద్ధంగా ఉన్నాయని అలాగే ప్రతిరోజూ రాష్ట్రం అంతటా వైద్య సేవలు అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యల వల్ల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని,ఆరోగ్య వ్యవస్థ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని 35 వైద్య కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన,ఆధునిక విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని

ఈ మేరకు వైద్య విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం పలు కీలక చర్యలు తీసుకుంటోందని,వైద్య విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా వారికి శిక్షణ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని హాస్టల్ వసతి, లైబ్రరీలను,ల్యాబొరేటరీలను అభివృద్ధి

చేస్తున్నామని,విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని హాస్టల్ సౌకర్యాలు,ఆధునిక పరికరాలు,మెరుగైన బోధన విధానాలు,క్లినికల్ ట్రైనింగ్ వంటి అంశాల్లో అభివృద్ధి చేస్తామని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరిస్తుందని

హామీ ఇచ్చారు.వైద్య విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని,భవిష్యత్తులో మెడికల్ ఎడ్యుకేషన్ మరింత నాణ్యతతో,ఉన్నత స్థాయికి చేరుకుంటుందని తద్వారా పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వసతులను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మెడికల్ మసతుల కల్పనకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెండు కోట్ల అరవై ఐదు లక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని వైద్య వపరికరాలు నేరుగా కలెక్టర్ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.అనంతరం

మెడికల్ కళాశాల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి మెడికల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.విద్యార్థులు విద్యా సౌకర్యాలు,హాస్టల్ వసతులు,క్లినికల్ ట్రైనింగ్,స్టైపెండ్ల వంటి అంశాలపై అభిప్రాయాలు

సమస్యలను వెల్లడించగా మంత్రి వాటిని శ్రద్ధగా విని సంబంధిత అధికారులతో త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు.ఎమ్మెల్యే డాక్టర్.

కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిని 550 పడకల సామర్థ్యానికి అభివృద్ధి చేసి నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెడికల్ కళాశాల అభివృద్ధి జరుగుతున్నందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నేడు జిల్లా కేంద్రంలో 23 కోట్ల 75 లక్షల రూపాయలతో క్రిటికల్ కేర్ బ్లాక్ ను ప్రారంభం చేయడం నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని,మెడికల్ కళాశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి మూలికవస్తులు సిబ్బంది డాక్టర్లు వసతులను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో రోజువారి సేవలపై ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి పరిస్థితిని సమీక్షించి,అవసరమైన సిబ్బంది నియామకం, సదుపాయాలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,వైస్ చైర్మన్ బాదాం రమేష్,

మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు,పట్టణ

అధ్యక్షుడు జక్కా రాజు,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మాధవ్ రెడ్డి,డీఎంహెచ్వో రవి నాయక్,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి,ఆసుపత్రి వైద్యులు,వైద్య విద్యార్థులు,అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏఆర్ సిబ్బందికి మొబిలైజేషన్ శిక్షణ

పరిస్థితుల్లో సమయానికి స్పందించే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ వంటి లక్షణాలు ప్రతి పోలీసు సిబ్బందికి అత్యవసరమని, ఈ శిక్షణ వాటిని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఆయుధ వినియోగం, డ్రిల్, సమూహంగా పని చేయడం, నాయకత్వ లక్షణాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.పోలీసు శాఖ ప్రతిష్టను కాపాడే విధంగా ప్రతి సిబ్బంది కట్టుబడి పనిచేయాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవలందించాలని ఆదేశించారు. ఈ శిక్షణతో సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో పనిచేసే నైపుణ్యాన్ని సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్ మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)**

వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం వీసి సమావేశ మందిరంలో జిల్లా సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం క్వింటాలు గ్రేడ్ --ఏ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించిందని, సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొంత ఎత్తైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు భద్ర పరుచుటకు సరిపడా ఏర్పాట్లు చేయాలని, నిబంధనల ప్రకారం రైతులకు గోనె సంచులు ఇవ్వాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుల్, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రములో ఖచ్చితముగా 2 ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు, 30 టార్పాలిన్లు, 1 ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ఒకవేళ ప్యాడి క్లీనర్ లేనిచో ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతుల వద్ద నుండి వరుస ప్రకారం కొనుగోలు చేయాలని, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని తెలిపారు. రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు తేమ శాతం 17 శాతం కంటే ఎక్కువ ఉంటే, ధాన్యం ఆరబెట్టుకొని తేమ శాతం తగ్గిన తర్వాతనే ధాన్యం తీసుకొని రావాలని రైతులకు అవగాహన కల్పించాలని, రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు వారి ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని, వ్యవసాయ విస్తరణ అధికారి జారీ చేసిన టోకెన్ తో ఓ పి ఎం ఎస్ లో వివరాలు సరి చూసుకోవాలని, కౌలు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా "కౌలు రైతు ధ్రువీకరణ పత్రం" ఖచ్చితముగా సమర్పించాలని తెలిపారు. ప్రతి సన్న రకం ధాన్యం సంచి పై ా అక్షరం, సెంటర్ కోడ్ ఎరుపు రంగుతో ఖచ్చితముగా వ్రాసిన తర్వాతనే ధాన్యం నింపాలని, బస్తాలను ఎరుపు రంగు దారంతో కుట్టాలని, దొడ్డు రకం ధాన్యం బస్తాలను ఆకుపచ్చ రంగు దారంతో కుట్టాలని, ఈ సంచులపై ఎటువంటి అక్షరాలు వ్రాయకూడదని తెలిపారు. ధాన్యం రవాణా చేసేటప్పుడు సన్న రకం, దొడ్డు రకం ధాన్యంను వేరు వేరు లారీలలో తరలించాలని తెలిపారు. తూకం జరిపే సమయములో తేమ శాతం 17 మించకుండ ఉండేలా చూసుకోవాలని, పొల్లు, రాళ్ళు మట్టి పెడ్డలు లేకుండా నాణ్యత ప్రమాణాలకి లోబడి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత పూర్తి భాధ్యత కొనుగోలు నిర్వాహకులదేనని, కొనుగోలు జరిపిన వెంటనే సంబశీదిత రైతుకు కొనుగోలు పత్రం తూకం వివరాలతో ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు కొనుగోలు రిజిస్టర్ లో నమోదు చేసి ట్యాబ్ నందు వివరాలు నమోదు చేయాలని, ట్రక్ చిట్ లో వ్రాసిన రైతుల ప్రకారమే మిల్లులకు ధాన్యం సరఫరాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ట్యాబ్ లో నమోదు చేసిన తరువాత రైతులకు చెల్లింపులు చేయుట కొరకు రైస్ మిల్ ట్రక్ చిట్ రసీదు కాపీ, రైతు కొనుగోలు పత్రం జిల్లా మేనేజర్, పౌర సరఫరా సంస్థ కార్యాలయంలో అందించాలని తెలిపారు. కొనుగోలు సమయంలో ఇతర కేంద్రాల నుండి తీసుకొన్న/పంపిన గోనె సంచుల వివరాలు జాగ్రతగా నమోదు చేసుకొని, ఆ వివరాలను రికాన్సిలేషన్ సమయములో సమర్పించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం కొనుగోలు సమాచారం, రైస్ మిల్లుకు పంపిన ధాన్యం వివరాలు అందించాలని తెలిపారు.

# ఆయుష్ సేవల్లో హోమియోపతి కీలక పాత్ర

హోమియోపతి ( ఆయుష్ డే ) దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై డిఎంహెచ్ఓ డాక్టర్.రవి కుమార్ తో కలిసి

కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని,ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం హోమియోపతి,యోగా,ఆయుర్వేద వంటి సంప్రదాయ వైద్య విధానాలను ప్రోత్సహిస్తూ అందుబాటులోకి తీసుకువస్తోందని హోమియో వైద్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యంత అవసరమని ఇది సహజసిద్ధమైన మరియు సురక్షితమైన చికిత్సా విధానంగా గుర్తింపు పొందిందని సిమిలియా సిమిలిబస్ కురెంటూర్ సదృశం సదృశంతోనే ఇది నయం అవుతుంధనే సిద్ధాంతంపై ఆధారపడిన హోమియోపతి శరీరంలోని సహజ రోగనిరోధక శక్తిని పెంపొందించి వ్యాధులను నయం చేయడంలో సహాయపడుతుందని అన్నారు.

హోమియోపతి వైద్యం ప్రత్యేకత ఇది వ్యాధి లక్షణాలను మాత్రమే కాదు రోగి యొక్క శారీరక, మానసిక స్థితులను కూడా పరిగణనలోకి తీసుకుని చికిత్స అందిస్తుంది దీనితో దీర్ఘకాలిక వ్యాధులు,అలర్జీలు,చర్మ సమస్య,జీర్ణ సంబంధ వంటి అనేక సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుందని ఆరోగ్య సంరక్షణలో హోమియోపతి ప్రాముఖ్యత రోజురోజుకీ పెరుగుతోందని దుష్ప్రభావాలు తక్కువగా ఉండటం,తక్కువఖర్చుతో చికిత్స అందుబాటులో

ఉండటం అన్ని వయసుల వారికి అనుకూలంగా ఉండటం దీని ప్రధాన ప్రయోజనాలని,గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఈ సేవలను విస్తరింజేసి ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంపై దృష్టి సారించామని

పేర్కొన్నారు.అదేవిధంగా వ్యాధుల నివారణ, ఆరోగ్యకర జీవనశైలి అలవాట్లు,మాతృ-శిశు సంరక్షణ వంటి కీలక అంశాలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని వెల్నెస్ సెంటర్లు,ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఆయుష్ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్.గోపాల్ నాయక్,డిఎంహెచ్ఓ డాక్టర్ రవి నాయక్,ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ ఉషారాణి,వివిధ విభాగాల వైద్యులు,రోగులు పాల్గొన్నారు.



# యోగ మన జీవితంలో ఒక భాగం కావాలి





## అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకే కాక శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగ దోహదపడుతున్నందున ప్రతి మనిషి జీవితంలో నిత్యం యోగ చేయడాన్ని ఒక భాగంగా చేసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో శుక్రవారం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో హోమియోపతి,ఆయుష్ దినోత్సవ సంబరాల్లో ఉదయం గద్వాల ఐడిఓసి గార్డెన్ లో యోగ శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశం ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప కానుక యోగ అని,అనేక దేశాల ప్రజలు యోగను సాధన చేస్తుండడం మనకెంతో గర్వకారణం అన్నారు.యోగ ప్రాధాన్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం కొన్నేళ్లుగా ఏటా అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కలిగిస్తోందన్నారు.ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.యోగ శిక్షకులు తరచూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరూ యోగను సాధన చేసేందుకు తమ వంతుగా కృషి చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం ఆరేళ్ల చిన్నారి రష్విక చేసిన సూర్య నమస్కారాలు,యోగసనాలు అకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజు,డిపిఓ శ్రీకాంత్,సర్వే ఏడి నూకరాజు,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత,వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్,యోగ శిక్షకులు,వైద్యాధికారులు,పలువురు వైద్యులు,ఆశ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

## క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధర





**గద్వాల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం,యాసంగి సీజన్ 2025-26కు సంబంధించి గద్వాల మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గద్వాల,మల్దకల్,ధరూర్,గట్టు,కేటీ దొడ్డి మండలాల రైతుల సౌకర్యార్థం ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.రైతులు పండించిన మొక్కజొన్నను ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం క్వింటాల్‌కు రూ.2400 చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు.అయితే,ఒక్క ఎకరాకు గరిష్టంగా 25 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేయబడుతుందని స్పష్టం చేశారు.రైతులు ధాన్యం తీసుకురావడానికి ముందుగా టోకెన్ తీసుకోవాలని సూచించారు.రైతులు తీసుకురావాల్సిన పత్రాలు:ఏ.ఈ.ఓ ధృవీకరణ పత్రం,పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంక్ ఖాతా జిరాక్స్ (రైతు బంధుకు లింక్ చేయబడినది)ఈ పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలని అధికారులు సూచించారు.ఈ కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి మార్కెట్ యార్డ్ చైర్మన్,మున్సిపల్ చైర్మన్,వార్డు కౌన్సిలర్లు,మాజీ జెడ్పీటీసీ చైర్మన్,మాజీ సింగిల్ విండో చైర్మన్,జిల్లా మార్కెటింగ్ అధికారి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు,ఏడీఏ,జిల్లా మార్క్‌ఫెడ్ అధికారి,పీఏసీఎస్ సెక్రటరీలు,ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టిన సంకాపురం రాముడు

**-జోగులాంబ గద్వాలలో కాంగ్రెస్ నేతల ఆనందం రాముడు కి సన్మానం**
**-డిసిసి జనరల్ సెక్రటరీగా నియామకం శాలువాలతో ఘన స్వాగతం**
**-కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాముడు ముందడుగు**



అలంపూర్,ఐజా మండలం (ప్రజా జ్యోతి) 10: అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎ. సంపత్ కుమార్ సహకారంతో డిసిసి జనరల్ సెక్రటరీగా సంకాపురం రాముడు ఎన్నికయ్యారు.
జోగులాంబ గద్వాల జిల్లా డిసిసి జనరల్ సెక్రటరీగా ఐజ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయనకు శాలువా,పూలమాలలతో సత్కరించి స్వీట్లు తినిపించి ఆనంద వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,సంకాపురం రాముడు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని జిల్లా స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి దిశగా ముందు కు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, కౌన్సిలర్లు ఎస్.మద్దిలేటి, మైనర్ బాబు, మహబూబ్ పాషా, సులోచనమ్మ,చిన్నికృష్ణ, మాజీ కౌన్సిలర్ రాజు నారాయణ,గిత్తల దేవరాజ్,సీనియర్ నాయకులు పాండురంగ, దేవేంద్ర,సుందరాజ్, రఘు గౌడ్,మాల మల్లికార్జున్,ఏక్లాస్‌పురం నరసింహ,యూత్ ప్రెసిడెంట్ డి.సూర్యచంద్ర,మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షాలు, యువ నాయకులు కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం.

**-జీవన శైలిలో యోగ ఒక భాగంగా అలవర్చుకోవాలి.**
**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**







**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)**
యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, రోజూవారి జీవనశైలిలో యోగ ప్రక్రియను ఒక భాగంగా దినచర్య అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో
'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానిమాన్ 271వ జయంతిని పురస్కరించుకుని ప్రపంచ హోమియోపతి ( ఆయుష్ డే ) దినోత్సవ యోగ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారానే సంపూర్ణమైన ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రజల దినచర్యలో యోగా ఒక భాగంగా అలవర్చుకోవాలని ఉదయం గంట పాటు యోగ చేయడం ద్వారా శరీరం మెదడు చురుకుగా పనిచేస్తాయని తెలిపారు. పురాతన కాలం నుంచి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. సంపూర్ణమైన ఆరోగ్యం ద్వారా మాత్రమే మనిషి తన ఆశలను ఆశయాలను ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు. సమయం దొరికినప్పుడల్లా తాను యోగా చేస్తానని తెలిపారు. తన సోదరి ద్వారా యోగా నేర్చుకున్నానని ఆయన చెప్పారు. కలెక్టర్, అధికారులు, రాజకీయ ప్రముఖులు, వైద్యులు, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఆశా కార్యకర్తలు, పతంజలి సభ్యులుఆయుష్ సిబ్బంది, యోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ జయ చంద్రమోహన్, డిఆర్డిఏ మొగులప్ప, బీజేపీ నేత నాగురావు నామాజీ, యోగా శిక్షకులు సురేష్, మెడికల్ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెలవుల్లో పిల్లలను ఈతకు పంపొద్దు

**-నాగర్ కర్నూల్ ఎస్.ఐ గోవర్ధన్**



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)**
వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలను తల్లిదండ్రులు ఒంటరిగా ఈతకు పంపరాదని ఎస్.ఐకే గోవర్ధన్ ఓ ప్రకటనలో తెలిపారు.పిల్లలు తల్లిదండ్రులకు తెలియకుండా చెరువులు,కాలువలవద్దకు వెళుటుంటారని అటువంటి సమయాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.పిల్లల విషయంలో తల్లి దండ్రులు తగిన జాగ్రత్తలు పాటించాలని అవసరమైతే పెద్దల పర్యవేక్షణలోనే ఈతకు పంపాలనిఅన్నారు.

# రోడ్డు భద్రతపై వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి)**
'అవేర్నెస్ 'తో అవగాహనతెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, నారాయణపేట జిల్లాలో రోడ్డు భద్రతపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేందుకు ఏప్రిల్ 13 నుంచి 18 వరకు "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని అన్ని గ్రామ సభల్లో నిర్వహించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా పోలీస్ అధికారులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు.రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో, "ఒక్క నిర్లక్ష్యం -- ఒక కుటుంబం నాశనం" అనే సందేశంతో ప్రజల్లో బాధ్యతాభావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎస్పీ గారు తెలిపారు.

కార్యక్రమం ముఖ్యాంశాలు:
గ్రామ స్థాయిలో రోడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటుట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలుఅంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ నియమాల పాటనపై ప్రమాణ స్వీకారంప్రమాదాలకు గురయ్యే ప్రదేశాల గుర్తింపు, నివారణ చర్యలుపిల్లల కోసం ప్రత్యేక రోడ్ సేఫ్టీ డే నిర్వహణహెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై అవగాహనసోషల్ మీడియా ద్వారా యువతలో ప్రచారంమద్యం సేవించి డ్రైవింగ్, ఓవర్ స్పీడింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు

గోల్డెన్ అవర్ ప్రాధాన్యత:
రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే ప్రాణాలను కాపాడే గోల్డెన్ అవర్ పై పోలీస్, అంబులెన్స్ సిబ్బంది, వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు.
జిల్లాలోన్ రోడ్డు ప్రమాదంలో జరిగితే వెంటనే సమాచారం ఇవ్వడానికి ప్రత్యేక హాట్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని 8889808182 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే:
చివరి రోజున ఉల్లంఘనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి, శిక్షల కంటే అవగాహన ద్వారా మార్పు తీసుకురావడమే లక్ష్యంగా చర్యలు చేపడతారు.

విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం:
స్కూల్ పరిసరాల్లో జీబ్రా క్రాసింగ్‌లు, స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేసి చిన్నారుల భద్రతను బలోపేతం చేయనున్నారు.

ఎస్పీ గారి సందేశం:
"హెల్మెట్ ఒక అలవాటు కాదు -- అది ప్రాణ రక్షణ కవచం"
"సీట్‌బెల్ట్ ఒక నియమం కాదు -- అది కుటుంబానికి ఇచ్చే హామీ"
ప్రతి యువకుడు బాధ్యతగా డ్రైవింగ్ చేస్తేనే సమాజం మారుతుందని, ప్రతి గ్రామం సురక్షితంగా మారితేనే జిల్లా సురక్షితం అవుతుందని ఎస్పీ పిలుపునిచ్చారు.

ప్రజలకు పిలుపు:
స్పీడ్ తగ్గించు -- జీవితం కాపాడు
జాగ్రత్తగా వాహనం నడపు -- సురక్షితంగా చేరుకో"
ట్రాఫిక్ నియమాలు పాటించండి... మీరు, మీ కుటుంబం సురక్షితంగా ఇంటికి చేరండిఈ కార్యక్రమంలో ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# పి.డి.ఎస్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకట్ట

## -వాహనం స్వాధీనం: టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి)**
ఈ రోజు తెల్లవారుజామున నారాయణపేట పట్టణంలోని యాద్గిర్ రోడ్డు, బైరం కొండ గ్రామ సమీపంలో టాస్క్ ఫోర్స్ మరియు నారాయణపేట పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించాగా ఈ సందర్భంగా పి.డి.ఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు.
పట్టుబడిన వాహనం (టా 06 ఖణ 0828) అశోక్ లే లాండ్ వాహనం నుండి మొత్తం 50 బియ్యం సంచులు, సుమారు 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.బియ్యం, వాహన యజమాని వెంకటేష్, నివాసం నర్సాపూర్ గ్రామం, దామరగిద్ద మండలం అని తెలిపారు.డి.టి కాలప్ప పంచనామ అనంతరం వెంకటేష్ పై నారాయణపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# "ప్రైవేట్ పాఠశాలలు వద్దు- ప్రభుత్వ పాఠశాలలు ముద్దు"

## పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి



**మల్దకల్ ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి)**
:మల్దకల్ మండలంలోని పెద్దపల్లి గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం ఉపాధ్యాయులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బడి బయట విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అల్వాల శిరీష మాట్లాడుతూ,'ప్రైవేట్ పాఠశాలలు వద్దు-ప్రభుత్వ పాఠశాలలు ముద్దు' అని నినాదంతో ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శిరీష, ఉపాధ్యాయులు జయలక్ష్మి,అంగనవాడీ టీచర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారుడి వెనుక నిలిచిన తల్లి జ్ఞాపకానికి నివాళులు

**ప్రజా హక్కుల కోసం పోరాటం చేసిన నాయకుడికి గుర్తింపు కావాలి**
**నరసింహ యాదవ్ కుటుంబానికి కాంగ్రెస్ అండగా నిలుస్తుంది**



**జడ్చర్ల, ఏప్రిల్ 10, ప్రజా జ్యోతి**
జడ్చర్ల ప్రాంతానికి చెందిన యువ ఉద్యమకారుడు నరసింహ యాదవ్ జీవితంలో చోటుచేసుకున్న వ్యక్తిగత విషాదం, రాజకీయ పోరాటం, సామాజిక బాధ్యతల సమ్మేళనంగా నిలిచిన సంఘటనగా ఈ పరిణామం నిలిచింది. దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో పాల్గొని అరెస్టై జైలుకు వెళ్లిన నరసింహ యాదవ్, ప్రజా హక్కుల కోసం తన పోరాటాన్ని కొనసాగిస్తూనే కుటుంబానికి దూరమయ్యాడు. ఈ క్రమంలో తన కొడుకు కోసం ఆత్రంగా ఎదురు చూసిన ఆయన తల్లి అంజమ్మ ఆకస్మిక మరణం కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. కోర్టు అనుమతితో అంత్యక్రియలకు హాజరైన నరసింహ యాదవ్ పరిస్థితి అక్కడి వారికి హృదయ విదారకంగా మారింది. ఈ నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ జాతీయ ఇంచార్జి మనీష్ శర్మ, జాతీయ కార్యదర్శి నాగమధు యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ తదితరులు నరసింహ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి, అంజమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంజమ్మ వంటి తల్లులు సమాజానికి గొప్ప ఉద్యమకారులను అందిస్తారని, నరసింహ యాదవ్ వంటి నాయకులు ప్రజల సమస్యలపై రాజీ పడకుండా పోరాడటం గర్వకారణమని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేస్తూ రైతులు, సామాన్య ప్రజల కోసం నరసింహ యాదవ్ చేపట్టిన ఉద్యమాలు ఆయన సామాజిక నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన నరసింహ యాదవ్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వ పరంగా తగిన స్థానం కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సంఘటన ఒకవైపు వ్యక్తిగత దుఃఖాన్ని, మరోవైపు ప్రజా ప్రయోజనాల కోసం సాగుతున్న పోరాటాన్ని ప్రతిబింబిస్తూ, రాజకీయ ఉద్యమాల వెనుక ఉన్న కుటుంబాల త్యాగాలను మరోసారి వెలుగులోకి తీసుకువచ్చింది.

# బల్గెరలో దిగంబర స్వామి జాతర

గట్టు ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండలం బల్గెర గ్రామంలో శ్రీశ్రీశ్రీ దిగంబర స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన కుక్కల పందెం పోటీలను బాసు శ్యామల కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం గ్రామస్తులు బాసు శ్యామలని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాకి డేవిడ్,ఉప సర్పంచ్ బాసు గోపాల్,హరి,బాసు బొజ్జయ్య నాయుడు,నాగేష్, నరసింహ,రాజు,శాంతప్ప,జగ్గుగుడిసె,తిమ్మప్ప,వీరేష్,రాము,అంజి,నరసింప ులు తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# ఉరి వేసుకొని వ్యక్తి మృతి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి)
నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే... పళ్ల హరిజనవాడకు చెందిన ఖ. అనిల్ (తండ్రి: తిప్పన్న) తన ఫిర్యాదులో తెలిపిన ప్రకారం, గత రాత్రి పని నిమిత్తం బయటకు వెళ్లి రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఇంటికి చేరుకున్నాడు. ఆ సమయంలో ఆయన తండ్రి తిప్పన్న ఇంటి వద్ద ఉరివేసుకొని కనిపించడంతో వెంటనే స్నేహితులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు.
తరువాత వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా, చికిత్స పొందుతున్నప్పటికీ కోలుకోకపోవడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.
ఈ మేరకు ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.



# గోల్డ్ స్కీంలలో నగలు కొంటున్నారా?తస్మాత్ జాగ్రత్త

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న గోల్డ్ స్కీముల దందా....




**కొల్లాపూర్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ తాలూకా నియోజకవర్గం లో ఉన్న ఐదు మండలాల గ్రామాల ప్రజలకు ఆకాశం ఎత్తుకు ఎదిగిన బంగారం ధర బంగారు షాపుల్లో బంగారాన్ని కొనుగోలు చేయాలని చూస్తున్న ప్రజలు తస్మాత్ జాగ్రత్త. మార్కెట్లో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న గోల్డ్ స్కీం దందాలు చుట్టుముట్టు పక్కల ప్రజలు జాగ్రత్త, బంగారు దుకాణాల యజమా నుల షాపులను తనిఖీ చేసే అధికారులు పట్టించుకోని తనిఖీలు చేయాల్సిన అవసరం అధికారులకు ఉన్నదాన్ని ప్రజలు అభిప్రాయం. తనిఖీలు లేకపోతే అడ్డంగా నష్టపోయే ప్రమాదం ప్రజలకు జరుగుతుందని ప్రజల ఆవేదనలు.

పట్టణంలో కొంతమంది బంగారు షాప్ యజమానులు గోల్డ్ స్కీములు నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి లైసెన్సు,రిజిస్ట్రేషన్స్ లేకుండా నడుస్తున్నాయని స్థానిక ప్రజల ఆరోపణలు, గోల్డ్ స్కీంలపై ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలి.సామాన్య బీద ప్రజలు కాయకష్టం చేసి కుటుంబ ఖర్చులు చూసుకొని నెలకు అంతో ఇంతో డబ్బు కూడపెట్టుకుని కొద్ది మొత్తం బంగారు తీసుకోవాలని ఆలోచన మంచిదే. కానీ ప్రస్తుత కాలంలో బంగారానికి ఉన్న డిమాండ్ ను బట్టి ఎవరినీ కూడా నమ్మే పరిస్థితులు లేవు తరుగు నాణ్యత విషయంలో చాలా మోసాలు జరుగుతున్నాయని ప్రజల అనుమానం.జి.ఎస్టి బిల్లులు కూడా కొన్ని బంగారు షాపు దుకాణాలలో ఇవ్వడం లేదు, కొన్ని దుకాణాలకుహాల్ మార్క్ వంటి నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు.అటు పట్టించుకోవాల్సిన తనిఖీ చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు? చివరికి మోసపోయేది సామాన్య పేదలే.ఈ మధ్యకాలంలోనే తెలంగాణలో బంగారు స్కీముల పేరుతో కోట్ల రూపాయలుతో ఉడాయించిన దాఖలాలు ఉన్నాయికావున పట్టణ ప్రజలు జాగ్రత్తగా ఉండవలసిందిగా బాధ్యత ప్రజలపై ఉన్నది.

# మార్కెట్ యార్డులలో మొక్కజొన్న లను వేగవంతంగా కొనుగోలు చేయాలి.


## ఎం శ్రీనివాస్ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి




**కొల్లాపూర్ ఎయిర్టెల్ 10 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులను సందర్శించి ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ, మార్కెట్ కేంద్రాలలో రైతులు మొక్కజొన్నను తీసుకువచ్చి నెలరోజులు కావస్తున్న కొనుగోలు చేసి అక్కడనే పెట్టారు. తప్ప వాటిని ప్రభుత్వం వేగవంతంగా సరపర చేయడంలో తీవ్ర నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. అని ఆయన అధికారులపై మండిపడ్డారు? ఇప్పటికైనా కొనుగోలు చేసిన మొక్కల్ని తక్షణమే ప్రభుత్వం రైతుల ఖాతాలో డబ్బులు వేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన మాట్లాడారు, అన్ని గ్రామాలలో మండలాల కేంద్రాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలవకుండా చూడాలి. మార్కెట్లో తాగునీటి వసతి లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్న అధికారులు తాగునీరు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తా ఉన్నారు. కొనుగోలు చేసిన బ్యాగుల్ని తక్షణమే లోడ్ చేసి తరలించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,రాష్ట్ర మంత్రి ఉన్న నియోజకవర్గంలోనే రైతుల పరిస్థితి ఈ విధంగా ఉంటే మిగతా ప్రాంతాలలో ఏ విధంగా ఉంది అని ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా రైతు అకౌంట్లో డబ్బులు వేసే విధంగా తగు చర్యలు తీసుకొని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో.తెలంగాణ రైతు సంఘం కొల్లాపూర్ మండల కార్యదర్శి బి బాల పీర. రైతు నాయకులు శ్రీనివాసులు, ఖాదరు, భాష, ఈశ్వరమ్మ, కార్తీక్,రాజు,సాయికుమార్. తదితరులు పాల్గొన్నారు.

# లింగప్పపై దాడి కేసులో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి



## తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

కృష్ణ మండలం, ఏప్రిల్ 10: (ప్రజా జ్యోతి) 2026/

కృష్ణ మండల పరిధిలోని చేగుంట గ్రామానికి చెందిన దళిత నాయకుడు, మాజీ ఎంపీపీ లింగప్పపై జరిగిన దాడి ఘటనపై నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయం ముందు దళిత సంఘాలు ధర్నా నిర్వహించారు.వివరాల్లోకి వెళ్తే, చేగుంట గ్రామానికి చెందిన లింగప్పపై అదే గ్రామానికి చెందిన సంజీవరెడ్డి గౌడ్, బసవరాజప్ప గౌడ్‌లు మార్చి 27, 2026న దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తలకు గాయాలు కావడంతో రక్తస్రావం జరిగిన లింగప్పను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తుండగా, నిందితులు కారును అడ్డగించి రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు.కారులో ఉన్న లింగప్పపై మరలా రాళ్లతో దాడి చేసి హత్యకు యత్నించారు. ఎలాగోలా కుటుంబ సభ్యులు కారుతో అక్కడి నుంచి తప్పించుకుని కృష్ణ గ్రామానికి బయలుదేరగా, నిందితులు మోటార్ సైకిల్‌పై వెంబడిస్తూ రాళ్లతో దాడి చేస్తూ కృష్ణ పోలీస్ స్టేషన్ వరకు తరిమారు.ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు, దళిత సంఘాలు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి పలు డిమాండ్లు వినిపించారు.

డిమాండ్లు:లింగప్పపై దాడి చేసి హత్యాయత్నం చేసిన సంజీవరెడ్డి గౌడ్, బసవరాజప్ప గౌడ్‌లపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి.నిందితులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలి.లింగప్ప ఇంటి ముందు కక్షపూరితంగా పాతిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి వేరే చోట ఏర్పాటు చేయాలి.లింగప్ప కుటుంబానికి పోలీస్ రక్షణ కల్పించాలి.బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులు చర్యలు తీసుకోవాలి.



# తెలంగాణ జాగృతి పార్టీలో భారీ చేరికలు



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూర్ మరియు గుండుమాల్ మండలాల నుండి పలువురు యువకులు తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత అక్క నాయకత్వంలో పార్టీ లో చేరేందుకు హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమం జిల్లా పార్టీ అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది.మద్దూర్ మండలంఈ కార్యక్రమంలో దామర్‌గిద్ద మండలం కాందెన్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ జాగృతి సిద్ధాంతాలపై తమ మద్దతు ప్రకటించారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం, యువత అభివృద్ధి, మహిళా సాధికారత లక్ష్యాలతో పనిచేస్తున్న తెలంగాణ జాగృతి పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. జిల్లా లో పార్టీ బలం మరింత పెరుగుతుందని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆర్.ఎస్.ఐ.కి ఘన వీడ్కోలు



**అలంపూర్,ఎర్రవల్లి మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 10:**

ఎర్రవల్లి మండల కేంద్రంలో10వ బెటాలియన్‌కు చెందిన 2018 బ్యాచ్ ఆర్.ఎస్.ఐ.మహమ్మద్ రసీద్ కన్వర్షన్‌పై సివిల్ ఎస్సైగా నియమితులై బెటాలియన్ నుండి రిలీవ్ అవ్వడం జరిగింది. శుక్రవారం బెటాలియన్ కమాండెంట్ ఎం. జయరాజు మహమ్మద్ రసీద్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి గౌరవప్రదంగా వీడ్కోలు పలికారు. కమాండెంట్ మాట్లాడుతూ, మహమ్మద్ రసీద్ తన సేవాకాలంలో క్రమశిక్షణ, విధేయత కష్టపడే స్వభావంతో విధులు నిర్వహించి మంచి గుర్తింపు పొందినట్లు తెలిపారు.ఆయన సేవలను అభినందిస్తూ, మిగతా సిబ్బంది కూడా ఆయనను ఆదర్శంగా తీసుకొని తమ విధులను అంకితభావంతో నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాజు, నరసింహారాజు,రాజేశం, శ్రీనివాసులు,లక్ష్మణ్ ఆర్ఎస్ఐ మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొని మహమ్మద్ రసీద్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శాంతినగర్ నూతన సీఐగా బాధ్యతలు

## –మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అధికారి



**అలంపూర్ డివిజన్**
**(ప్రజాజ్యోతి) ఏప్రిల్ 10:**

శాంతినగర్ నూతన సీ.ఐ.గా శంకర్ బాధ్యతలు సంపత్ కుమార్‌తో భేటీ

శాంతినగర్‌కు నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన అధికారి శంకర్ హైదరాబాద్‌లోని తన నివాసంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు.అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం,ఐజ మండలం,రాజోలి మండలం,మానవపాడు మండలం ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని నూతన సీఐ తెలిపారు.మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ,ప్రజలకు సేవ చేయడం పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రజల సహకారంతో మంచి పరిపాలన అందించాలని సూచించారు.

# షీ ఫర్ స్టెమ్‌లో మెరిసిన గిరిజన విద్యార్థినులు

- ఐదు గోల్డ్ అవార్డులు సాధన
- స్టెల్లార్ స్కాలర్షిప్ టీజీటీ–డబ్ల్యూఆర్‌డీసీ అవార్డు కైవసం

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి బ్యూరో)**
షీ ఫర్ స్టెమ్ తెలంగాణ స్టెల్లార్ స్కాలర్షిప్ టీజీటీ–డబ్ల్యూఆర్‌డీసీ అవార్డును తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రతిభతో సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. వాసంతి పిళ్ళై తెలిపారు. కళాశాలలో నిర్వహించిన 'కల్పన షీ ఫర్ స్టెమ్' కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం ఐదు గోల్డ్ అవార్డులు దక్కించుకున్నారని తెలిపారు. ప్రతి విజేతకు రూ.10,000 నగదు



బహుమతులు అందించగా, అదనంగా కళాశాలకు రెండు ల్యాప్‌టాప్‌లను కూడా అందజేశారు. ఈ విజయంతో గిరిజన విద్యార్థినులు శాస్త్ర సాంకేతిక రంగంలో తమ ప్రతిభను చాటుకున్నారని ప్రిన్సిపల్ అభినందించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ బి. విజయ పాల్గొన్నారు.

# సీసీ రోడ్లను ప్రారంభించిన పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ





**నర్వ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా నర్వ మండలం లంకాల,నరువ, నాగిరెడ్డిపల్లె గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం నిధులతో ఇటీవల వేసిన సిసి రోడ్లను, రెడ్డిపల్లి ఆర్ఓ ప్లాంట్ ను, ఆమె ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు 50 శాతం చెల్లిస్తుందన్నారు, ఈ వాటాదన విషయాన్ని ప్రజలకు తెలవకుండా రాష్ట్ర ప్రభుత్వం నొక్కి పడుతుందన్నారు, గ్రామాల్లో అభివృద్ధి పనులకు గాని సంక్షేమ పథకాలకు గాని కేంద్ర ప్రభుత్వం నుండి వాటా నిధులు లేనిదే రాష్ట్రప్రభుత్వం పంపిణీ చేయలేదని ఆమె అన్నారు, నర్వ నుండి లక్కడి గ్రామానికి త్వరలోనే వీటి రోడ్డు టెండర్లు పలుకుతాయని టెండర్ లైన తక్షణం ఆరు నెలల్లో బీటీ రోడ్డు వేపిస్తానని హామీ ఇచ్చారు, నర్వా., లంకల గ్రామాలలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్లను ఈ నెల 9 నుండి 24 వరకు జరగనున్న ప్రధానమంత్రి సంసాద్ కేల్ మహోత్సవా క్రీడాలను ఆమె ప్రారంభించారు, ఈ సందర్భంగా క్రికెట్ కిట్లను వాలి లను అందజేసి క్రికెట్ ఆటను ప్రారంభించారు, ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో శ్రీనివాసులు తాసిల్దార్ మల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు టి హనుమంత రెడ్డి, మేడిపల్లి శివకుమార్ రెడ్డి, ఉప సర్పంచ్లు దండు అజయ్, విజయ్, వార్డు సభ్యులు, బిజెపి జిల్లా మహిళా నాయకురాలు పేట లలితమ్మ, వెంకట్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు సింహారెడ్డి, మండల నాయకులు, డాక్టర్ వెంకటేశ్వరరావు, సుధీర్ శెట్టి, నీ రాజ్ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, వావిళ్ళ నరేందర్ రెడ్డి, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# మీసాల రామన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ఆదర్శ్ సురభి.

## మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటాం : మీసాల రామన్న.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మహనీయుల జయంతి ఉత్సవాల సంస్కృతిక చైర్మన్, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు, మీసాల రామన్న జన్మదిన సందర్భంగా, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వారి చాంబర్ లో ఘనంగా శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ గంధం నాగరాజు, ఉపాధ్యక్షులు చిరంజీవి ల ఆధ్వర్యంలో కలెక్టర్ చాంబర్ లో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో, తన జన్మదిన వేడుకలను కలెక్టర్ చాంబర్ లో నిర్వహించడం, సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులకు, రాజకీయ, ఉద్యమ, ప్రజాసంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకుడు జోగు శాంతన్న,ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, వనపర్తి మండల అధ్యక్షులు మాస తిరుపతి, గద్వాల కరుణాకర్, గద్వాల్ రమేష్, జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## సీఐ శంకర్ నాయక్‌ను శాలువాతో సన్మానించిన తెలంగాణ దళిత దండు కొల్లాపూర్ తాలూకా అధ్యక్షుడు

**కొల్లాపూర్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన సీఐ శంకర్ నాయక్ బాధ్యతలు తీసుకున్న సీఐ, కొల్లాపూర్ నియోజకవర్గంలో లాండ్ ఆర్డర్ ప్రజలకు ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు కలగకుండా ప్రజా సేవకుడు లాగా ప్రతి ఒక్కరు గ్రామాలలో పనిచేయాలని ఆయన అన్నారు. రాజకీయ నాయకులు యువత యువకులు గ్రామాలలో ప్రతి ఒక్కరు లాండ్ ఆర్డర్ చట్టాన్ని గౌరవించాలని వివరించారు,కొల్లాపూర్ పోలీస్ స్టేషన్ కు నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా. తెలంగాణ దళిత దండు కొల్లాపూర్ తాలూకా అధ్యక్షుడు మల్లెల వెంకటస్వామి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మద్యం మత్తులో జీవితం ముగింపు



అలంపూర్ డివిజన్ ఇటిక్యాల,ఎర్రవల్లి మండలం (ప్రజాజ్యోతి)ఏప్రిల్ 10:
తాగుడుకు బానిసై వ్యక్తి ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన ఎర్రవల్లి మండల పరిదిలోని జింకలపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు (35) వృత్తి డ్రైవర్ ఆర్థిక ఇబ్బందులతో కొంతకాలంగా త్రాగుడు బానిసయినట్లు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతిడి భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇటిక్యాల ఎస్.ఐ.రవి తెలిపారు.

# చిన్నంబావి మండలానికి గర్వకారణం

- ఉపాధి పనుల్లో మియాపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ సత్తా
- ఎన్‌ఎమ్ఎమ్ఎస్ హాజరులో భాస్కర్ నాయక్ రికార్డు



చిన్నంబావి ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)
చిన్నంబావిమండలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మూడవత్ భాస్కర్ నాయక్,ఎంఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో ప్రతిభ చాటుతూ జిల్లాలో గుర్తింపు పొందుతున్నారు. గ్రామంలో అధిక సంఖ్యలో కూలీలకు ఉపాధి కల్పించడమే కాకుండా, ఎన్ఎమ్ఎమ్ఎస్ ద్వారా హాజరు నమోదులో ముందంజలో నిలుస్తున్నారు. ఇటీవల నిర్వహించిన పనుల్లో జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన ఆయనకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు డీఆర్డీవో వనపర్తి వారు రూ.1000 నగదు బహుమతి అందజేశారు. తదుపరి రోజు నిర్వహించిన పనుల్లో కూడా ద్వితీయ స్థానం సాధించి మరోసారి రూ.1000 బహుమతి అందుకున్నారు. డీఆర్డీవో ఆదేశాల మేరకు మండల ఏపీఓ ధనుంజయ రాజు బహుమతిని అందజేశారు. వరుసగా రెండు రోజులు జిల్లా స్థాయిలో అగ్రస్థానాల్లో నిలవడం ఆయన పనితీరుకు నిదర్శనమని అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈసీ వెంకటేష్, టెక్నికల్ అసిస్టెంట్లు సురేష్, ఈశ్వర్, జిఎస్ కంప్యూటర్ ఆపరేటర్ భాస్కర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు భాస్కర్, ఎస్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల పందెం పోటీలను ప్రారంభించిన మాజీ జడ్పీటీసీ

గద్వాల,గట్టు (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 10:
గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో శ్రీశ్రీశ్రీ దిగంబర స్వామి జాతర సందర్భంగా ప్రతి సంవత్సరం కుక్కల పందెం పోటీలను పెట్టడం జరుగుతుంది అదే విధంగా ఈ సంవత్సరం కూడా మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల బసు హనుమంతు నాయుడు కొబ్బరికాయ కొట్టి కుక్కల పందెమును ప్రారంభించారు. అనంతరం బాసు శ్యామలని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాకి డేవిడ్,ఉప సర్పంచ్ బాసు గోపాల్,హరి,బాసు బొజ్జయ్య నాయుడు,నాగేష్,నరసింహ,రాజు,శాంతప్ప,జగ్గు గుడిసె,తిమ్మప్ప,వీరేష్, రాము,అంజి,నరసింహులు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా రేవంత్ సర్కార్..

## నర్వ మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

నర్వ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆపన్నహస్తం అందిస్తోంది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నర్వ మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు.నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ మరియు డిసిసి జనరల్ సెక్రెటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా జంగంరెడ్డిపల్లి మరియు యాంకి గ్రామాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ఈ ఆర్థిక సహాయం అందజేశారు,లబ్ధిదారులు కావాలి సుందరమ్మ (జంగంరెడ్డిపల్లి): రూ. 30,000,దేశాయిగారి నరేందర్ (యాంకి): రూ. 37,000,కుమ్మరి పెద్ద నరసింహ (యాంకి): రూ. 25,500,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ఆపద కాలంలో నిరుపేదలకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన



ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విలేకరులు,రాఘవేందర్,పాండు,నావీజ డైరెక్టర్ మార్కా నరేష్, నర్వ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రాంరెడ్డి, బోయపాటి నరసింహ,అలాగే యాంకి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో 'ఫ్రైడే డ్రైడే'

**చిన్నంబావి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కర్లు ఎప్పటిలాగే హాస్టల్ పరిసరాలను శుభ్రపరిచి, ఎక్కడా నీళ్లు నిల్వ ఉండకుండా, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.అనంతరం వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సోమవారం జరిగే చివరి పరీక్షను కూడా బాగా రాసి, మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారనే నమ్మకం వ్యక్తం చేశారు. పదవ తరగతి తర్వాత చదువును ఆపకుండా, తమ అభిరుచికి అనుగుణంగా పాలిటెక్నిక్, ఐటీఐ, ఇంటర్ వంటి కోర్సులను ఎంచుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.విద్యార్థులు భవిష్యత్తులో ప్రయోజకులై గ్రామం, రాష్ట్రం, దేశానికి సేవలందించాలని, కుటుంబాన్ని సుఖపెట్టాలని ఆకాంక్షించారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని, విలువైన సమయాన్ని వృథా చేయకుండా మంచి కార్యక్రమాలను అనుసరించాలని సూచించారు. చదువు విషయంలో సందేహాలు ఉంటే అధికారులు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, విద్యార్థులు, వర్కర్లు నరేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నంబావి మండల ఎస్సైకి బీజేపీ నాయకుల ఘన సన్మానం

**చిన్నంబావి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలంలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై రామన్ గౌడ్‌కు బీజేపీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఎస్సైని అభినందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనుకలి సంపత్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి జింకల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షుడు గణేష్ రెడ్డి, వెలగొండ ఉప సర్పంచ్ వినోద్ గౌడ్, అలాగే ఉదయ్, కార్తీక్, శివ తదితర నాయకులు పాల్గొన్నారు.



## వివాహ రిసెప్షన్ హాజరైన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్మన్



**అలంపూర్,ఐజ మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 10:**

శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్ అయిజ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ ఎండి.రజాక్ ఆహ్వానం మేరకు శుక్రవారం రజాక్ కుమారుడు ఎండి.ఆఫ్రిద్ నూర్-ఈ-చెస్మిల వలిమా వివాహ రిసెప్షన్ కు ముఖ్య అతిథులుగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీచల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం. సురేష్ హాజరైనవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి,వేమారెడ్డి,నాగన్న గౌడ్,రంగారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మధు,వివిధ వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా హజారేను కలిసిన బీసీ జాతీయ నాయకులు అరుణ్



నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) దేశ సామాజిక సేవ కర్త, పద్మశ్రీ, పద్మవిభూషణ్ పురస్కారం గ్రహీత అన్న హజారే ని ఈరోజు వారి నివాసం స్వగ్రామంలో రాలేగాన్ సిద్ధి అహ్మద్ నగర్ జిల్లా మహారాష్ట్ర లో బిసి జాతియ నాయకులు ఆర్ అరుణ్ తో వెల్లి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, అని అన్నారు, దేశంలో ఇలాంటి సామాజిక ఉద్యమ నేత ఉండడంతో సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అలాంటి అసాధారణమైన వ్యక్తిని కలవడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు

## గోమాత జాతీయ జంతువుగా ప్రకటించేదాకా ఉద్యమం ఆగదు



**గండీడ్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):**

గండీడ్ మండల కేంద్రంలో గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలనే డిమాండ్‌తో ఉద్యమం వేగవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సెంట్రల్ బాడీ ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా ప్రజలను ఏకం చేసి గోమాతకు జాతీయ జంతువు హోదా కల్పించే వరకు పోరాటం కొనసాగించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా ఈ నెల 27న ప్రతి గ్రామం నుంచి భారీ స్థాయిలో సంతకాల సేకరణ చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టాలని నిర్ణయించారు. సేకరించిన సంతకాలను ఎమ్మార్వోకు సమర్పించనున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త తన గ్రామంలో చురుకుగా పాల్గొని సంతకాల సేకరణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గోవును జాతీయ జంతువుగా గుర్తించే వరకు తమ పోరాటం ఆగదని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నరహరి రెడ్డి, మల్కయ్య, కృష్ణయ్య, రఘు, శీను, పాండు, నవీన్, నరేష్, వెంకటేష్, భద్రేశ్వర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పాలెం వెంకన్న దేవాలయంలో లలిత సహస్ర పారాయణం

**నాగర్ కర్నూల్ :10 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)**

బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో శ్రీ అలెర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం మహిళల భక్తుల ఆధ్వర్యంలో శ్రీ లలిత సహస్రనామాలు మరియు శ్రీ లక్ష్మీదేవి అష్టోత్తర శతనామావళి పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం నాడు 20 మంది మహిళలచే ఈ పూజలు నిర్వహించి అనంతరం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పద్మ,చంద్రకళ ప్రసన్న,రజిత,శోభ కృష్ణమ్మ,కవిత,రాధా శ్రీదేవి,జ్యోతి,లక్ష్మి,పద్మ పాల్గొన్నారు.



# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## -నేచరలిస్ట్ శ్వేత

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)**

విద్యార్థులు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని నేచరలిస్ట్,తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ యూనిట్ మేనేజర్ శ్వేత సూచించారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవడం మన అందరి దరి బాధ్యత అని ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు.విద్యార్థులు ఎన్ని అవాంతరాలు వచ్చినా చదువును మధ్యలో ఆపకుండా పూర్తిచేసి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. కళాశాలల

ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఘనంగా ఫేర్వెల్ కార్యక్రమాన్ని నిర్వహించి సీనియర్ విద్యార్థులు తమ అనుభవాలను జూనియర్ విద్యార్థులతో పంచుకుని సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.కళాశాల ప్రిన్సిపాల్ మదన్మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పూర్తయ్యాక ఎక్కడ ఉన్నా ఉన్నత స్థాయిలో ఎదగాలనేదే గురువుల ఆకాంక్ష అని అన్నారు.భవిష్యత్తులో కష్టపడి మంచిస్థాయికి చేరుకొని




తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో మొహమ్మద్ ఇర్ఫాన్,అధ్యాపకులు అంజయ్య,రామకృష్ణ,కోదండరాములు,వనిత,దశరథం,ముజఫర్, శోభారాణి,రాఘవేందర్ పాల్గొన్నారు.

# మంగంపేటలో సీసీ రోడ్డుకు శ్రీకారం

### -కేంద్ర నిధులతో గ్రామీణ అభివృద్ధి వేగం



**మహమ్మదాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)**

గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కేంద్ర నిధులు కీలక పాత్ర పోషిస్తున్నాయని మండల బీజేపీ అధ్యక్షుడు మూస నర్సింహా తెలిపారు. మహమ్మదాబాద్ మండలం మంగంపేట గ్రామంలో ఎంపీ నిధులు, ఎన్ఆర్ఈజీఎస్ సమన్వయంతో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధుల ద్వారా మొత్తం రూ.55 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.బీజేపీ నాయకుడు కృష్ణ మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మండలంలోని పలు గ్రామాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటికే 7 బోర్లు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కురువ కృష్ణ, తిరుమలేశ్, తిరుపతి రెడ్డి, భీం శంకర్, శ్రీను, భీమయ్య పాల్గొన్నారు.

# ముదిరాజ్ బిడ్డల ఆత్మగౌరవ పోరాటాన్ని అణిచివేయడం ఎవరి తరం

## మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళ గడిచినా, ముదిరాజులను బీసీ-డీ నుండి బీసీ-ఏ లోకి చేరుస్తామన్న ఎన్నికల హామీని తుంగలో తొక్కడం అన్యాయం. ఏప్రిల్ 10 శుక్రవారం గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన ముదిరాజ్ నాయకులను, ముదిరాజ్ ప్రజలను రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ అన్నారు ముదిరాజ్ హక్కుల కోసం పోరాడుతుంటే అక్రమ అరెస్టులతో అణిచివేయాలని చూడటం

అప్రజాస్వామీ కమనిముదిరాజ్ కులానికి మాట ఇచ్చి తప్పిన కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజుల కు వర్గీకరణ మార్పుపై ఇచ్చిన హామీ కేవలం ఓట్ల కోసమేనా? రెండు ఏళ్ళ దాటినా ఈ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం ముదిరాజ్ సమాజాన్ని వంచించడమే అనేది వాస్తవం. అణచివేత ధోరణి: కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసన తెలపడానికి హైదరాబాద్ లో జరగబోయే హలో ముదిరాజ్ చలో గాంధీభవన్ ముట్టడి కి వెళ్తున్న వారిని అర్ధరాత్రి నుంచి ఇళ్లల్లోనే గృహనిర్బంధం చేయడం, పోలీస్ స్టేషన్లకు తరలించడం ప్రభుత్వ పిరికిపంద చర్య. అని అన్నార

రాజకీయ, ఆర్థిక వివక్ష తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను రాజకీయంగా, ఆర్థికంగా ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. విద్య, ఉద్యోగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించకపోవడం వల్ల ముదిరాజ్ బిడ్డల భవిష్యత్తు అంధకారమవుతోంది. అని అన్నారు

ప్రభుత్వానికి ఇది హెచ్చరిక, లాఠీలతోనూ, అరెస్టులతోనూ ఉద్యమాలను ఆపలేరు. ముదిరాజుల ఆగ్రహానికి గురైన గత ప్రభుత్వమూ మనుగడ సాగించలేదు. అనేది గతంలో కామారెడ్డి ముదిరాజుల ధర్మ యుద్ధం ర్యాలీ ఒక నిలువెత్తు సాక్ష్యంగా ఆనాటి ప్రభుత్వాన్ని కూల్చడానికి మొదటిగా అడుగుగా కామారెడ్డి నుండి ప్రారంభమైందనేది ఈరోజు ఉన్న ప్రభుత్వం గమనించాలి ముదిరాజులు ఏకమైతే ఏమవుతుందో ఆలోచన చేసి ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏ లోకి తక్షణమే చేర్చాలి ఎలక్షన్ల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మారుస్తామని ఆరోజు స్వయంగా ఈ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజులకు మాట ఇచ్చి మోచేతికి బెల్లం పెట్టినట్టు వ్యవహరించడం



సిగ్గుచేటు అన్నారు తక్షణమే ముదిరాజులను బీసీ డీ నుంచి డి సి ఏ లోకి మార్చాలి అని నీలకంఠ ముదిరాజ్ డిమాండ్ చేశారు తెలంగాణలో ఉన్నటువంటి ముదిరాజ్ లు అంతా ఏకమై ముదిరాజులను ఏకం చేసి ముందుండి ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి వెంటనే వర్గీకరణ ప్రక్రియను చేపట్టాలి. అన్నారు

ముదిరాజ్ జాతి డిమాండ్లు

1. అరెస్టు చేసిన ముదిరాజ్ నాయకులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలి అన్నారు
2. బీసీ-డీ నుండి బీసీ-ఏ కి మార్చే ప్రక్రియపై ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితితో కూడిన ప్రకటన చేయాలి.
3. ముదిరాజులకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన ముదిరాజుల వాటా మేమెంతో మాకంత అనే విధంగా వాటా కనిపించాలి .

ముదిరాజుల ఆత్మగౌరవం కోసం, ముదిరాజ్ హక్కుల సాధన కోసం చేస్తున్న ఈ పోరాటం ఆగదు. అని హెచ్చరించారు ప్రభుత్వం దిగివచ్చే వరకు ముదిరాజులు చేసే ఉద్యమం ఇంకా ఉధృతం చేసే విధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి ముదిరాజ్ జర్నలిస్టులు మనస్ఫూర్తిగా పనిచేయాలని బాధ్యతగా పనిచేయాలని కోరుతూ ఈ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసే వరకు కొనసాగుతూనే ఉంటుంది. అన్నారు

అని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ అన్నారు.

# దళిత హక్కుల పోరాట సమితి మహాసభలను విజయవంతం చేయండి



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణ చారి భవన్లో ఈనెల 17,18 తేదీలలో వరంగల్ మహానగరంలో జరుగు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర రెండవ మహాసభలగోడ పత్రికను విడుదల చేసారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీ పతి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటిన నేటికీ కూడా దళితులకు స్వాతంత్రం రాలేదని దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటినుండి దళితులపై అత్యాచారాలు పెరిగాయని మనువాదాన్ని ప్రజల మెదళ్ళలో చొప్పించి ప్రజల మధ్య విద్వేషాలను రగిలించి నిత్యం దేశంలో ఎక్కడో ఒకచోట దళితులపై విద్వేషపూరిత హత్యలు జరుగుతున్నాయని అన్నారు.పెరిగిన దళిత జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని,ప్రైవేటు సంస్థలలోనూ రిజర్వేషన్లను అమలు చేయాలని ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు నిర్ణయాలు తీసుకోబడతాయన్నారు.మహాసభకు అధిక సంఖ్యలో దళితులు హాజరై మహాసభలు విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి వంకేశ్వరం శ్రీను,కోశాధికారి కొత్త రామస్వామి,నాయకులు శివ కృష్ణ,సత్యం,శివశంకర్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కరెంట్ షాక్తో రైతు మృతి

### -- కేసు నమోదు: నర్వ ఎస్ఐ పబ్బతి రమేష్

**నర్వ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండలం బెక్కరపల్లి గ్రామ శివారులో కరెంట్ షాక్ కారణంగా రైతు మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది ఈ సంఘటనపై ఎస్ఐ తెలిపిన వరాలు ఇలా ఉన్నాయి. నర్వ పోలీసులు ఆన్ సైడ్ ఎఫైర్ నమోదు చేశారు.ఫిర్యాదురాలు బి. మాధవి తెలిపిన వివరాల ప్రకారం, ఆమె భర్త బి. రాములు (43), వ్యవసాయం చేస్తూ చెరుకు తోటకు నీరు పారించేందుకు 09-04-2026 సాయంత్రం పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అనంతరం 10-04-2026 ఉదయం కుటుంబ సభ్యులు వెతకగా, బోరుబావి వద్ద ఉన్న ఎల్టీ విద్యుత్ లైన్ దగ్గర ఆయన మృతి చెందిన స్థితిలో కనిపించారు.ప్రాథమికంగా కరెంట్ షాక్ కారణంగానే మృతి చెందినట్లు భావిస్తున్నట్లు, ఎవరిపై అనుమానం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆన్సైడ్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని నర్వ ఎస్ఐ పబ్బతి రమేష్ తెలిపారు.



# ఎద్దును ఢీకొట్టిన లారీ

### - ఘటనాస్థలంలోనే మృతి

**కృష్ణ (ప్రజా జ్యోతి) ఏప్రిల్/10/2026/**



నారాయణపేట జిల్లా కృష్ణ మండల పరిధిలోని హిందూపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. రాయిచూర్ నుండి యాదగిరి వైపు వెళ్తున్న ఒక లారీ వేగంగా వచ్చి గ్రామ శివారులో తిరుగుతున్న ఎద్దును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎద్దు తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనం నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.ఘటన అనంతరం లారీ డ్రైవర్ అక్కడి నుండి పారిపోయినట్లు సమాచారం